ఆర్టీసీ రంగారెడ్డి రీజనల్ మేనేజర్‌గా లలిత

లలితకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంజీబీస్ సీఆర్ఎం బి. శ్రీనివాస్ తదితరులు

సుల్తాన్‌బజార్, జూన్ 20: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్‌గా లలిత గురువారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఇచ్చిన బదిలీ ఉత్తర్వుల మేరకు వరంగల్ ఆర్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న లలితను రంగారెడ్డి రీజియన్ ఆర్ఎంగా, ఇక్కడ ఆర్ఎంగా నిర్వహిస్తున్న బి.రాజును డిప్యూటీ ఆర్ఎం ఆపరేషన్స్‌గా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా లలితను ఎంజీబీస్ సీఆర్ఎం బి. శ్రీనివాస్, పీఆర్‌వో ఆర్ఆర్ శ్రీనివాస్, ఈఈ సీవోఎం రవీందర్ సింగ్,రంగారెడ్డి రీజియన్ డీఎం తదితరులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కాచిగూడ బస్‌స్టేషన్‌కు ఉత్తమ అవార్డు

కాచిగూడ డిపో మేనేజర్ రఘుకు అవార్డును అందజేస్తున్న ఆర్టీసీ ఈడీ, ఆర్ఎం, జీహెచ్‌జెడ్ తదితరులు

కాచిగూడ,జూన్ 20: ఆర్టీసీ ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించినందుకు హైదరాబాద్ రీజియన్‌లోని 14 డిపోల పరిధిలో కాచిగూడ డిపో బస్ స్టేషన్‌కు ఉత్తమ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జీహెచ్‌జెడ్, రీజినల్ మేనేజర్ వరప్రసాద్ చేతుల మీదుగా కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ టి. రఘుకు అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో 14 డిపోల మేనేజర్లు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబర్‌పేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ముషీరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు వేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

నులిపురుగులను నివారిద్దాం..

- ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్
- విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

అబిడ్స్: విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్

నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న గోషామహల్ కార్పొరేటర్ లాలసింగ్ -అబిడ్స్

చిక్కడపల్లి: నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్నకార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్

నులిపురుగుల.. మందులు వేస్తున్న మాజీ వార్డు మెంబర్ నర్సింహులు -సుల్తాన్‌బజార్

అంబర్‌పేట, జూన్ 20 : చిన్నారుల్లో నులిపురుగులను నివారించి వ్యాధి నిరోధక శక్తిని పెంచాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. జాతీయ నులిపురుగల దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబర్‌పేటలోని పోలీస్ బాయ్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. తిలక్‌నగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాలేరు దీప్తిపటేల్, డాక్టర్ హర్షిత, డాక్టర్ హరిశ్రీ, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

అదేవిధంగా గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృత విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు.

ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో..

ముషీరాబాద్ : కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు విధిగా నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఏఎంహెచ్ఓ మైత్రేయి, కార్పొరేటర్ రచనశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్ వివేకానంద పాఠశాలలో నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నేత ముఠా జయసింహ ప్రారంభించారు.

అబిడ్స్ : నాంపల్లిలోని గాంధీ భవన్ పాఠశాలలో విద్యార్థులకు జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ విద్యార్థులకు మాత్రలు వేశారు. డాక్టర్ ఉమైరా, నాయకులు గొడుగు శ్రీనివాస్ యాదవ్, అమర్‌సింగ్, రామకృష్ణ, రేణు పాల్గొన్నారు.

న్యూ పారమౌంట్ పాఠశాలలో గోషామహల్ కార్పొరేటర్ లాల్ సింగ్ విద్యార్థులకు ఎస్‌పీహెచ్ఓ మల్లీశ్వరితో కలిసి మాత్రలను వేశారు. డాక్టర్ రాంచందర్, బి పద్మావతి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మెహిదీపట్నం : కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ బాలుర ఉర్దూ మీడియం పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ పాల్గొని చిన్నారులకు మాత్రలు వేశారు.

- ఫస్ట్‌లాన్సర్ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అల్బెండజోల్ మాత్రలు వేశారు.

కాచిగూడ : కాచిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ పద్మజ, యూపీహెచ్‌సీ ఆర్‌హెచ్ఎఫ్‌డబ్లూటీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి నేత్వత్వంలో విద్యార్థుల వరకు నులిపురుగుల మందులను పంపి ణీ చేశారు. పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

కాచిగూడ: విద్యార్థులకు మాత్రలు వేస్తున్న పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాయక్ తదితరులు

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ లావణ్యశ్రీనివాస్‌గౌడ్ -అంబర్‌పేట

కార్వాన్ డివిజన్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎం. స్వామియాదవ్ - కార్వాన్

కార్వాన్ : గుడిమల్కాపూర్ డివిజన్లలోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్వాన్ కార్పొరేటర్ ఎం. స్వామియాదవ్, దేవర వంశీ నులి పురుగుల మందులు వేశారు.

అంబర్‌పేట:గోల్నాక కూరగాయల మార్కెట్‌లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ వై.అమృత

మెహిదీపట్నం: ఫస్ట్‌లాన్సర్ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్‌హుస్సేన్

మెహిదీపట్నం: గోల్కొండ బాలుర పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్

శంకర్ యాదవ్‌కు ఘన నివాళి

శంకర్‌యాదవ్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

అంబర్‌పేట, జూన్ 20 : మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోదరుడు దివంగత శంకర్‌యాదవ్ దశదిన కర్మ సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జరిగింది. దీనికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

చిక్కడపల్లి : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోదరుడు తలసాని శంకర్‌యాదవ్ సంతాప సభకు బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో రాకేశ్‌కుమార్, పున్న సత్యనారాయణ, వల్లాల శ్యామ్ యాదవ్, కొండ శ్రీధర్‌రెడ్డి, ఎయిర్‌టెల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌యాదవ్‌కు నివాళులర్పిస్తున్న ముఠా జయసింహ తదితరులు

డ్రైనేజీ పనులు పూర్తి చేయండి : కార్పొరేటర్

కాచిగూడ, జూన్ 20: డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం పాదయాత్ర చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, సుభాష్‌పటేల్, సాయి, నాగరాజు, కిరణ్, సంతోష్, రవియాదవ్ పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులందరినీ కన్వర్షన్ చేయాలి

సమావేశంలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.గోవర్ధన్‌రెడ్డి తదితరులు

సుల్తాన్‌బజార్, అబిడ్స్, జూన్ 20: రాష్ట్రంలో ఉన్న 23,667 మంది ఆర్టిజన్ కార్మికులందరినీ అర్హతను బట్టి కన్వర్షన్ చేయాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బేగంబజార్ డివిజన్‌లో యూనియన్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా కె. మహేందర్‌రెడ్డి, కార్యదర్శిగా ఎంవీ కృష్ణారెడ్డితో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, సౌత్ జోన్ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, మునిలాల్‌నాయక్, ఇ. రాజయ్య, బి. కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపునకు శాశ్వత పరిష్కారం

వైభవ్‌నగర్‌లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి

అంబర్‌పేట, జూన్ 20 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని వైభవ్‌నగర్, శాంతినగర్, సాయి మధురానగర్ తదితర ప్రాంతాలలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి సంబంధిత అధికారులకు చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రాజెక్టు ఈఈ సురేశ్, సర్కిల్ ఈఈ పేర్రాజు, డీఈ ప్రవీణ్, నేషనల్ హైవే డీఈ సరిత, మరో డీఈ రేణుక, నేషనల్ హైవే ఫ్లైఓవర్ కాంట్రాక్ట్ మేనేజర్ సునీల్ తో కలిసి కార్పొరేటర్ ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచిం చారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, శ్రీనివాస్, గోవిందు అర్జున్, అడ్వకేట్ శ్రీహరి, ట్యూషన్ శేఖర్, సంజీవ్‌కుమార్‌చౌదరి పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న ముఠా జయసింహ

చిక్కడపల్లి, జూన్ 20 : హుస్సేన్‌సాగర్ పరీవాహక సబర్మతినగర్ బస్తీలో పెడింగ్‌లో ఉన్న రిటైనింగ్ వాల్ పనులు వేగవంతంగా పూర్తి చేసే విధంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ చర్యలు తీసుకుంటున్నారని ముఠా జయసింహ అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్‌లోని సబర్మతినగర్‌లో అధికారులు ఏఈ శ్యామసుందర్ తదితరులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిటైనింగ్ వాల్ పనులు పూర్తి అయ్యాయని కేవలం సబర్మతినగర్ బస్తీ కొంత పెండింగ్‌లో ఉందని వివరించారు. పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ముడారపు రాకేశ్‌కుమార్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్ గుప్త, జీవై,గిరి, గడ్డమీది శ్రీనివాస్, ఎండీ గౌస్, హనుమంతు, కిరణ్, సుధాకర్, మిఠల్, శ్రీనివాస్, చందు, సంపత్‌గౌడ్, సాయియాదవ్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐసీఎఫ్ వార్షికోత్సవాలు

ముషీరాబాద్, జూన్ 20: అల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్స్ 28వ వార్షికోత్సవాలు గురువారం గొల్కొండ క్రాస్ రోడ్‌లోని ఎంబీ చర్చిలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్, ఏఐసీఎఫ్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు పాల్గొని ప్రసంగించారు. కమిటీ చైర్మన్ డాక్టర్ గిడియన్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పాస్టర్ జోయెల్ ముమ్మడి, డేవిడ్ కడారి, శామ్యూల్ జాన్, అబ్రహం, కల్యాణి, దయానంద్, జయశ్రీ, ప్రవీణ్‌కుమార్, నిర్మల, మంగేశ్వరి క్రైస్తవ ప్రతినిధులు పాల్గొన్నారు.

దేవునికుంటలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

మెహిదీపట్నం దేవునికుంట శ్మశాన వాటిక స్థలంలో అక్రమంగా వెలసిన నిర్మాణాలను గురువారం ఆసిఫ్‌నగర్ తాసీల్దార్ కార్యాలయ అధికారులు కూల్చివేశారు. తాసీల్దార్ జ్యోతి నేతృత్వంలో సిబ్బంది ఈ కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై సమాచారం అందించాలని ఆమె సూచిస్తున్నారు. – మెహిదీపట్నం, జూన్ 20

అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విద్యార్థులకు నులిపురుగుల మందులు వేస్తున్న కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్

కాచిగూడ,జూన్ 20: నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం నింబోలిఅడ్డాలోని లాల్‌బహదూర్ స్కూల్లో కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, డాక్టర్ మనోజ్ రెడ్డి, సుభాష్‌పటేల్, నర్సుబాయి, ఇందిరా, సబిత పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం తొలగింపు

ఆగాపురా ప్రాంతంలో వంగిన విద్యుత్ స్తంభాన్ని విద్యుత్ అధికారులు తొలగించారు. తెలంగాణ రాష్ట్ర డెంటిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మెట్టు శ్రీకాంత్ కూలిపోయే దశలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని అధికారులకు చెప్పి పనులు చేయించారు. – అబిడ్స్, జూన్ 20

బేగంపేట ఎయిర్‌పోర్టుకు బీజేపీ నేతలు

అంబర్‌పేట, జూన్ 20 : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జి.కిషన్‌రెడ్డి తొలిసారి నగరానికి విచ్చేసిన సందర్భంగా బీజేపీ నాయకులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. నల్లకుంట డివిజన్ నుంచి మాజీ కార్పొరేటర్ వనం రమేశ్, నాయకులు శ్యాంరాజు, కేబీ నర్సింగ్ రావు, బి.సురేశ్‌యాదవ్, ఎస్.నర్సింగ్ రావు, మహేశ్, శ్రీనివాస్‌గౌడ్, కె.రాంచందర్‌గుప్తా తదితరులు కిషన్ రెడ్డికి స్వాగతం పలికారు.

యోగాతో మానసిక ఉల్లాసం

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేటలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జూన్ 20 : యోగాతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జీహెచ్ఎంసీ మైదానంలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ కల్చరల్ ట్రైనింగ్ ఫౌండేషన్, అంబర్‌పేట మండల గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ఇందులో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. యోగా ఎన్నో వేల సంత్సరాలుగా వస్తున్నదని చెప్పారు. వ్యక్తి జీవన వైవిధ్యాన్ని మార్చివేస్తుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగంగా అభ్యసించవచ్చని పేర్కొన్నారు. అనంతరం యోగా మాస్టర్లు, కార్యనిర్వాహకులను, ఇందులో పాల్గొన్న వారిని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ రాజశేఖర్‌రెడ్డి, మధుసూదన్, శ్రీకాంత్‌రెడ్డి, కెంచె రవికుమార్, నిరంజన్, భాస్కర్‌రెడ్డి శ్రావణ్, రామ్మూర్తి, డాక్టర్ సత్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరదనీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి

అధికారులతో కలిసి మహంకాళి టెంపుల్ వద్ద ముంపు పరిస్థితిని సమీక్షిస్తున్న దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు

అంబర్‌పేట, జూన్ 20 : అంబర్‌పేట మహంకాళి టెంపుల్ వద్ద వరదనీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. గురువారం గుడి పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వరదనీరు సాఫీగా వెళ్లేందుకు పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలన్నారు. జీహెచ్ఎంసీ, ఫ్లైఓవర్ ఇంజినీర్లతో చర్చించారు. ప్రతినిధులు పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, వై.శంకర్‌గౌడ్, రాజు, శ్రీధర్‌గౌడ్, సుధాకర్, డి.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో వర్షపు నీరు పోయేలా చర్యలు

మెహిదీపట్నం, జూన్ 20 : నాంపల్లి నియోజకవర్గంలోని మల్లేపల్లిలో గురువారం జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు పర్యటించి వర్షం నీరు పోయేలా చర్యలు చేపట్టారు. మ్యాన్ హోల్స్ వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించడం, మట్టిని తీసివేయడం, మ్యాన్‌హోల్ పైకప్పులను శుభ్రం చేశారు. ఆయా పనులను ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ పర్యవేక్షించారు.

బుల్కాపూర్ నాలాలో పూడికతీత పనులు

కార్వాన్ నియోజకవర్గం నానల్ నగర్ డివిజన్ హకీంపేట్‌లో ప్రవహించే బుల్కాపూర్ నాలాలో గురువారం జీహెచ్ఎంసీ అధికారులు నాలా పూడీక తీత పనులను చేపట్టారు. ఈ పనులను కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ ఆదేశాలతో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పర్యవేక్షించారు. నాలాల్లో పూడికతీతను వేగంగా పూర్తి చేసి వర్షాకాలంలో ప్రజలకు ముంపు సమస్యలేకుండా చేయడానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ నసీరుద్దీన్ తెలిపారు. – మెహిదీపట్నం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

1975 నాటి బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థులు

రవీంద్రభారతి, జూన్ 20 : బాపట్ల వ్యవసాయ కళాశాల 1975 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు గురువారం హైదరాబాద్‌లోని హోటల్ ప్లాజాలో గోల్డెన్ జూబ్లీ వేడుకలకను ఘనంగా జరుపుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 60 మందికిపైగా క్లాస్‌మెట్స్ హాజరై తమ కళాశాల, వృత్తి పరమైన అనుభవాలను నెమరువేసుకున్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఐదు దశాబ్దాల అకాడమిక్ ఎక్సలెన్స్‌ను స్మరించుకోవడమే కాకుండా వ్యవసాయ, బ్యాంకింగ్, మేనేజ్‌మెంట్ వివిధ రంగాలలో స్థిరపడ్డవారు 1975 బ్యాచ్ మెట్స్ కళాశాల సీనియర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెంకటరమణ, విశ్వనాథన్ బృందంచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బొల్లారం, జూన్ 20: మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందేందుకు స్వయం సహాయక రుణాలు ఎంతగానో దోహదపడుతాయని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం న్యూ బోయిన్‌పల్లిలో బాపూజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి జేఎన్ ఆర్,లాస్య గ్రూపు సంఘాలకు మంజూరైన రూ.20లక్షల నగదును అందజేశారు. కార్యక్రమంలో సౌజన్య,క విత,పద్మ,సరస్వతి, నవీన్, మల్లికార్జున్,రాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

అబిడ్స్, జూన్ 20 : మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఖైరతాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మంగళ్ హాట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ మంత్రిని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, సీఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

చిక్కడపల్లి,జూన్ 20: ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని సేవాలాల్ సేన గ్రేటర్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు కల్యాణ్‌నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని సేవాలాల్ సేన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఏడు నెలలుగా అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

నేడు ఉస్మానియాలో అభివృద్ధి పనులు ప్రారంభం

సుల్తాన్‌బజార్, జూన్ 20 : ఉస్మానియా దవాఖానలో నూతనంగా పునరుద్ధరించబడిన పనులను శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించనున్నట్లు ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పునరుద్ధరించిన డైట్ కిచెన్, ఔట్ పేషెంట్ బ్లాక్, మెడికల్ ఓపీని, నూతన ఎంఆర్ ఐని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయ ర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు, ఎం.అనిల్ కుమార్‌యాదవ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్‌రావు, సురభి వాణిదేవి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్